ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి

● డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి

ఆత్మకూరు(ఎం), నవంబర్ 6 : స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఉపాధి పనిలో వందరోజుల పని దినాలు పూర్తిచేసుకున్న వారి కుటుంబాల్లోని యువతకు స్వయం ఉపాధి కోసం ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారు. సోమవారం డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ.. వ్యవసాయానికి అనుబంధంగా పశువుల పెంపకం, కంపోస్ట్ ఎరువుల తయారీపై శిక్షణ పొందండం సంతోషకరమన్నారు. గ్రామ నర్సరీని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ నిరంజన్‌వలి, ఏడీఎం రాజు, ఏపీఎం కిరణ్, ఏపీఓ రమేశ్, సీసీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన పట్టణ పరిధిలోని మాసుకుంటలో సోమవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట గుండ్లపల్లికాలనీకి చెందిన బండారి కనకరాజుయాదవ్(26) యాదగిరిగుట్ట నుంచి భువనగిరి వైపు బైక్‌పై వస్తుండగా మార్గమధ్యంలో మాసుకుంట వద్ద బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. దాంతో కనకరాజు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ వెనుక కూర్చున్న అతని స్నేహితుడు బీసీ కాలనీకి చెందిన కునుసాల నాగరాజుకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి, క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించారు. మృతుడి బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

బీఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వాతి

యాదగిరిగుట్ట, నవంబర్ 6 : బీఆర్ఎస్ మహిళా విభాగం యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కళ్లెం స్వాతిని నియమించినట్లు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలో ఆమెకు నియామకపత్రం అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

WANTED

★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

CHANGE OF NAME

★I, SRILATHA DANDAM, R/o. H.No. 4-125, Mahadevpur, Bibi Nagar, Yadadri Bhuvanagiri-508 126. Changed My Name as "SRILATHA DANDEM".
NT-320773

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్గొండ.

నల్గొండ : 9182777626	నల్గొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

అభివృద్ధిని చూసి ఆదరించండి

- ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ఆలేరు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఆలేరురూరల్ : టంగుటూర్‌లో మాట్లడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

ఆలేరు రూరల్, నవంబర్ 6 : కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలకు మోసపోయి గోసపడొద్దని ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. అన్నారు. సోమవారం మండలంలోని కందిగడ్డ తండా, మందనపల్లి, టంగుటూరు, శారాజీపేట, గొలనుకొండ, తూర్పుగూడెం, మంతపురిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే రేషన్ కార్డు ఉన్న ఆడబిడ్డలందరికీ సౌభాగ్య పథకం కింద రూ.3 వేలు, ఆసరా పింఛన్ రూ.5,016, దివ్యాంగుల పింఛన్ రూ.6,016 అందజేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి కర్ణాటక రాష్ట్ర పరిస్థితిని తెచ్చుకోవద్దన్నారు. అభివృద్ధే ఎజెండాగా పని చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి మరోసారి సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలతో రైతులను ఆనందపరుస్తున్న గొప్పనాయకుడు అని కొనియాడారు. అర్హులైన ప్రతి దళిత, బీసీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా కేసీఆర్‌ను చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం అందని కుల సంఘాలు లేవన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశంగౌడ్, మాజీ జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య, వైస్ ఎంపీపీ గాజుల లావణ్యావెంకటేశ్‌యాదవ్, మాజీ ఎంపీపీ కాసగల్ల అనసూయ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, ఎంపీటీసీ జూకంటి అనూరాధఅనిల్, సర్పంచ్‌లు బండ పద్మాపర్వతాలు, కోటగిరి జయమ్మ, కోటగిరి పాండరి, వంగాల శ్రీశైలం, లక్ష్మి, కేతావత్ సుజాత, బక్క రాంప్రసాద్, ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుకొప్పుల కిష్టయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం వెంకటపాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లి గెలుపు కోరుతూ కూతుళ్ల ప్రచారం..

యాదగిరిగుట్ట : అమ్మ గెలుపు కోసం కూతుళ్లు నడుం బిగించారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ ఆమె కూతుళ్లు గొంగిడి అంజని, హర్షిత సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గౌరాయిపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని అనంతరం ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభర్థించారు. జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, రైతుబంధు సమితి మండల కన్వీనర్ జిన్నా మాధవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజాపేటలో..

రాజాపేట : గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బెడిదె వీరేశం, మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, నాయకులు సట్టు తిరుమలేశ్, జశ్వంత్, మహేశ్ పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో..

మోటకొండూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తో అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మాజీ సెక్రటరీ జనరల్ సిరబోయిన నర్సింగ్‌యాదవ్, మాజీ ఉప సర్పంచ్ బొట్ల నర్సింహ, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మల్ల గౌరయ్య, ఉపాధ్యక్షుడు గంగాధర్, యూత్ ప్రధాన కార్యదర్శి దడిగె మధు, నాయకులు గంధమల్ల మధు, బొట్ల మహేశ్, బొట్ల ప్రశాంత్, నల్ల జహంగీర్, కాదూరి ఏలేందర్, బొట్ల నవీన్, కొల్లూరి నరేశ్, బుచ్చిరెడ్డి, భిక్షపతి, విజయ్, బాలకృష్ణ, నరేశ్, రాజు, సురేశ్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : శారాజీపేటలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారానికి హాజరైన ప్రజలు

బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

ఆత్మకూరు(ఎం) : గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది. అలాగే సోమవారం మండల కేంద్రంతోపాటు పల్లెపల్లెనా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్, ఎంపీటీసీ కవిత, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు పూర్ణచందర్ రాజు,ఇంద్రారెడ్డి, హేమలత, అరుణ, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మి, రాజు, అజీమొద్దీన్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : గౌరాయిపల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కూతుళ్లు అంజని, హర్షిత

ఆత్మకూరు(ఎం)లో కూరగాయల వ్యాపారిని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాజాపేట : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వీరేశం, నాయకులు

ఆత్మకూరు(ఎం)లో సునీతామహేందర్‌రెడ్డి గెలుపునకు మద్దతుగా నిర్వహించిన భారీ బైక్‌ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు